

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 8 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :10


# డయల్ యువర్ సైబర్ నేస్తం

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**- బాధితుల సమస్యల పరిష్కార మార్గాలు తెలుసుకొనుట**




**నల్గొండ సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి)** ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సైబర్ క్రైమ్ సంబంధించిన సమస్యల సందేహాలు తెలుసుకొనుటకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ద్వారా ప్రతి సోమవారం ఉదయం 11.00 గంటల నుంచి 2.00 గంటల వరకు నిర్వహించబడుతుందని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. సైబర్ నేరగాళ్లు చేతిలో మోసపోయిన బాధితుల సమస్యల పరిష్కార మార్గాలు తెలుసుకొనుటకు ఫోన్ నంబర్ 8712658079 కి చేయగలరని తెలిపారు.




## మాతా శిశుమరణాలను తగ్గించడాన్ని

# సవాల్ గా తీసుకోవాలి

**లక్ష్యం తో పనిచేస్తే మాత శిశు మరణాలు తగ్గిపోతాయి**

**ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి అరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించాలి**

**అవసరమైతే వైద్యాధికారులు గర్భిణీ స్త్రీలకు కౌన్సిలింగ్ ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి**:మాతా శిశు మరణాలను తగ్గించడానికి సవాల్ గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆశ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించి అన్ని రంగాలలో మనిషి ముందుకెళుతున్నప్పటికీ అవగాహన లోపం, మూఢనమ్మకాల కారణంగా ఇంకా అక్కడక్కడ గ్రామీణ ప్రాంతాలలో ప్రసవం సందర్భంగా, ప్రసవానంతరం మాతా, శిశు మరణాలు సంభవించడం బాధాకరమని అన్నారు. ఇకపై జిల్లాలో ఎలాంటి మాతా శిశు మరణాలు సంభవించకుండా చూడాల్సిన



# ఎస్సీ వర్గీకరణ ఆమోదంతో చరిత్రలో సువర్ణ అవకాశం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు**

**వర్గీకరణలో భాగమైనందుకు నా జీవితం దాన్యమైంది:**

**తెలంగాణ రాష్ట్రం ఎస్సీ వర్గీకరణ కులగనన చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే:**

**బిఆర్ఎస్ మాదిగల వ్యతిరేక పార్టీ:**

**ఎమ్మెల్యే మందుల సామేలు**



తిరుమలగిరి ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే మాదిగలకు సామాజిక న్యాయం జరుగుతుందని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం ఆయన తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో క్యాబినెట్ సమావేశం ఆమోదించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ాలు చేసి నా ఆనాటి పాలకులు స్పందించలేదని అని అన్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల డిమాండ్ న్యాయమైనదని అంగీకరించి వారికి రాజ్యాంగ ప్రకారం రావాల్సిన రిజర్వేషన్ ఫలాలు అందాలనే ఉద్దేశంతో ఆమోదం తెలిపారని అన్నారు . సమాజంలో అనగారినవర్గాలైన

వివరాలు 8లో..

## భువనగిరిలో మంత్రి

# కోమటిరెడ్డి పర్యటన

**ప్రమోద్ కుమార్ ఇంటికి విచ్చేసిన మంత్రి**

**కుటుంబ సభ్యులకు పరామర్శ**

**కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా**

**మంత్రి కోమటిరెడ్డి**



## ప్రశ్నించే గొంతుకను గెలిపించడంలో

# ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

**ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**

**నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మెల్సీ**

**హాజరైన ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల నాయకులు**

**నల్లగొండ పట్టణంలో భారీ ర్యాలీ**

**నర్సిరెడ్డి ని గెలిపించాలని పిలుపు**



వివరాలు 4లో..

# ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నాం

**అభివృద్ధి చెందిన పంబాల, మన్నే కులాలను సీ కేటగిరీలో చేర్చాలి**

**చట్టసభల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం**

**ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ**




**కోదాడ టౌన్, ఫిబ్రవరి 7 ( ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తూ చట్ట సభల్లో బిల్లు ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని వారి నివాసంలో ఏర్పాటుచేసిన ముఖ్యనాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. దశాబ్దాల కాలంగా వర్గీకరణకై ఎన్నో పోరాటాలు చేశామని సుప్రీంకోర్టు తీర్పు మేరకు మాదిగల చిరకాల కోరిక అయిన ఎస్సీ వర్గీకరణ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ దామోదర రాజనర్సింహ లతో పాటు ఉద్యమ నాయకులు మందకృష్ణ మాదిగ, మేడి పాపయ్య మాదిగలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజికంగా విద్యా పరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన పంబాల, మన్నే కులాలను క్యాటగిరి ఏ నుంచి తొలగించి సీ కేటగిరీలో చేర్చాలని బలహీనులుగా ఉన్న బుడగజంగాలు, డక్కలి కులాలను ఏ క్యాటగిరిలో ఉంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొల్లెపోగు స్వామి, నారకట్ల ప్రసాద్, చిలుకూరు మండల అధ్యక్షులు బొల్లె పోగు కాశయ్య, పిడమర్తి బాబురావు, సోమపొంగు శ్రీను, ఏర్పుల చిన్ని, చంటి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించాలి

**రేస్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి**




**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 7 ( ప్రజా జ్యోతి):** విద్యార్థులు పోటీ పరీక్షలో విజయం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని రేస్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ నియోజకవర్గస్థాయి పదవ తరగతి విద్యార్థుల టాలెంట్ టెస్ట్ కు సంబంధించిన విజేతలకు నేడు కోదాడ పట్టణంలోని రేస్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ లో బహుమతులు అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడం ద్వారా సమాజానికి ఉపయోగపడాలని ప్రజల్లో ఉన్నటువంటి మూఢనమ్మకాలపై వారిని చైతన్యవంతం చేయాలని అన్నారు విద్యార్థులకు భవిష్యత్తులో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ పైన ఆసక్తి కలిగేలా ఇట్టి టాలెంట్ నిర్వహించిన ఏఐఎస్ఎఫ్, ఏ ఐ వై ఎఫ్ సంఘాల నాయకులను వారు అభినందించారు. అనంతరం నిర్వాహకులు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మనబోయిన నరేష్మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల టాలెంట్ కార్యక్రమంలో 494 మంది విద్యార్థులు పాల్గొన్నారు వారిలో మొదటి బహుమతి సిహెచ్ యామిని (శ్రీ వైష్ణవి కాన్సెప్ట్ స్కూల్) ద్వితీయ బహుమతి రాహుల్ చౌదరి (తేజ టాలెంట్ స్కూల్) తృతీయ బహుమతి వి హర్షవర్ధిని (జయ హై స్కూల్) చతుర్ద బహుమతి బి సందీప్ రెడ్డి(గ్లోబస్ ఇంటర్నేషనల్ స్కూల్) పంచమ బహుమతి ఎం గౌతమ్ చరణ్ (సైదయ్య కాన్సెప్ట్ స్కూల్) లకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో బహుమతుల దాతలు పింద్రాతి హనుమంతరావు సిరాపరపు శ్రీనివాసరావు అంబాల వెంకటి త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిరికొండ శ్రీనివాస్ పదిరె మహేష్ మండవ మధు రమేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పెన్షనర్లకు ఇన్కమ్ ట్యాక్స్ మినహాయింపు ఇవ్వాలి

**- విద్యుత్ జేపసీ నాయకులు**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 07, ( ప్రజాజ్యోతి ):** ఇన్కమ్ ట్యాక్స్ నుండి పెన్షనర్లకు మినహాయింపు ఇవ్వాలని మిర్యాలగూడ విద్యుత్ ఉద్యోగుల కార్యాలయంలో జేఏసీ నాయకులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మారం శ్రీనివాస్, ఆంజనేయులు, షఫీ, విజయ్ కుమార్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు తుముల నారాయణ, నామిరెడ్డి దయాకర్ రెడ్డి, సల్మాన్, గుడిసెల ముత్తయ్య లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దాదాపు 30 సంవత్సరాల పై సర్వీస్ పూర్తి చేసుకుని ఆ సర్వీసులో ఇన్కమ్ ట్యాక్స్ కూడా చెల్లించి రిటైర్ అయిన తదుపరి వారి పనికి పరిహారంగా, శేష జీవనం కోసం కొంత మొత్తం జీవన భృతిగా చెల్లించేదే పెన్షన్ అని అన్నారు. పెన్షన్ అంటే ఆదాయం కాదన్నారు. ఆదాయం కానప్పుడు ఆదాయపు పన్ను ఎలా రికవరీ చేస్తారని ప్రశ్నించారు. ఆదాయం అంటే ఉద్యోగుల జీతాలు, వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు ఇవన్నీ ఆదాయం క్రింద వస్తాయని , కానీ ఉద్యోగి జీవిత కాలం ప్రభుత్వాల కోసం సేవ చేస్తే రిటైర్ అయిన పిదప జీవనం గడుపుటకు ఇచ్చే భృతిని, ఆదాయం కింద ఎలా చూస్తారన్నారు. ఈ విషయంలో స్పందించి కోర్టులు



పెన్షనర్ల డిమాండ్ ను సుమాటో గా స్వీకరించి పెన్షన్లు ఆదాయం కింద లెక్కించ వద్దని ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా కర్ర రామ్ రెడ్డి, వనం పర్వతాలు, రాంబాబు, వీరభద్రరావు, శివ, రాజేశ్వరరావు, రవీందర్, రాంబాబు, ఈసుమియా సత్తార్, కృష్ణారావు, మురళీధర్ రావు, నరసింహారావు, రామారావు, కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టిన బైక్

**మూడు పల్టీలు కొట్టిన బైక్ యువకుడికి తీవ్ర గాయాలు**

**ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు చికిత్స పొందుతూ మృతి**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 7 ( ప్రజా జ్యోతి):** అదుపుతప్పి డివైడర్ను ఢీకొనడంతో యువకుడు మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణంలో శ్రీనివాస్ నగర్ లో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కు చెందిన గుండా ఈశ్వర్ బైపాస్ నుండి రోడ్డు క్రాస్ చేసి కోదాడ వైపు వస్తున్న క్రమంలో బైక్ అదుపుతప్పి మూడు పల్టీలు కొట్టి డివైడర్ను ఢీ కొట్టిందని తెలిపారు. ఈశ్వర్ కు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈశ్వర్ మృతి చెందినట్లుగా తెలిపారు. ఈశ్వర్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు





## కనుల పండువగ విజయ గణపతి దేవాలయం వార్షికోత్సవం





**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని విజయ గణపతి దేవాలయం 20వ వార్షికోత్సవం ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం భక్తజన సమూహంలో కనుల పండువగ నిర్వహించారు. ఆలయ వేద పండితులు ఉదయం తెల్లవారుజామునండి స్వామివారికి పంచామృత అభి షేకాలు జరిపి తిరొక్క పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా పట్టణ నలుమూలల నుండి తరలి వచ్చిన భక్తులు సిద్ధి బుద్ధి సమేత విజయ గణపతి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భారీగా తరలివచ్చిన భక్తులకు అన్నదానాన్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి కృష్ణయ్య, చలపతి శివ, ఓరుగంటి బ్రహ్మం, చలపాటి రామారావు, వంగవీటి లక్ష్మణ్ రావు, గోపారపు ఉపేందర్, మేకల నరేష్, తుంగతుర్తి శేషగిరిరావు, ఓరుగంటి నవీన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ దగ్ధం.. తప్పిన పెను ప్రమాదం



**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 7 ( ప్రజా జ్యోతి):** లారీ పూర్తిగా దగ్ధం కావడంతోటి పెను ప్రమాదం తప్పింది. కోదాడ మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్ లో ఉన్న ఓ ట్రాన్స్పోర్ట్ లో గురువారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఓ లారీ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. ఆ సమయంలో ట్రాన్స్పోర్ట్ ఆవరణలో సుమారు 20 కు పైగా లారీలు ఉన్నాయి. అంతేకాకుండా ట్రాన్స్పోర్ట్ పక్కనే పెట్రోల్ బంకులు సైతం ఉన్నాయి. ఫైర్ స్టేషన్ వారికి సమాచారం ఇచ్చిన వారు సకాలంలో స్పందించలేదని లారీ నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. మిగతా లారీలకు అంటుకొని ఉంటే పెద్ద పెను ప్రమాదమే సంభవించేదని ట్రాన్స్పోర్ట్ నిర్వాహకులు భయాందోళనకు గురయ్యారు. ఆగి ఉన్న లారీకి షార్ట్ సర్క్యూట్ కావడంపై, షార్ట్ సర్క్యూర్ కారణంగా లారీ దగ్ధమైందా లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనేది తెలియాల్సి ఉంది.

## మంచికంటి -చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం




**నాంపల్లి,ఫిబ్రవరి,07(ప్రజా జ్యోతి ):** మంచికంటి యాదగిరి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు కొనియాడారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మునుగోడు మండలం బోడంగిపర్తి గ్రామానికి చెందిన మంచిగకంటి యాదగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. లక్షలు విలువ చేసే ప్రయోగశాల పరికరాలు, రసాయనాలు, ఇతర సామాగ్రిని ఉచితంగా తమ కళాశాలకు అందజేయడం గర్వంగా ఉందన్నారు.. మారుమూల ప్రాంతాలలో చదివే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు అందించాలన్న ట్రస్ట్ లక్ష్యాన్ని ఆయన ప్రశంసించారు. తమ కళాశాలకు అందజేసిన పరికరాలను సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అడ్వైజర్ మంచికంటి వెంకటరమణ మాట్లాడుతూ ఆశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తామని హామీ ఇచ్చారు....రానున్న వేసవికాలం దృష్ట్యా విద్యార్థుల సౌకర్యార్థం ఫ్యాన్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల అభ్యున్నతికోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయనను కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు వెంకన్న, రజనీకాంత్, శ్రీనివాస్, శిరీష, సైదయ్య, సృజన్ కుమార్, ప్రసన్న లత, సురేష్, శైలజ, సమత, రజియా బేగం, నరసింహ, శివ పాల్గొన్నారు.

## కులగణన రిపోర్ట్ ను పున: సమీక్షించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 07, ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సమగ్ర కులగణన రిపోర్ట్ ను వ్యతిరేకిస్తూ, దీనిని పున: సమీక్షించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ సమగ్ర కులగణన సర్వే పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని, కులగణనసమగ్రంగా,సంపూర్ణంగా,శాస్త్రీయంగా జరగలేదన్నారు. బీసీల లెక్కను తక్కువ చేసి,అగ్రకులాల జనాభాను ఎక్కువ చూపారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించి, ఇప్పుడేమో కాకమ్మ కథలు చెబుతూ పార్టీ పరంగా 42 %ంష్ఘ్ఘుఎ% రిజర్వేషన్లు మేము ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కులగణనలో జరిగిన తప్పులను సరిచేయాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, దోనేటి శేఖర్,నక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సి డిపార్ట్మెంట్ జిల్లా కన్వీనర్ గా మేడి వెంకన్న



**నల్గొండ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా కన్వీనర్ గా మేడి వెంకన్న ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా చైర్మన్ బోడ స్వామి తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకొని మేడి వెంకన్నకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేడి వెంకన్న మాట్లాడుతూ.. తన నియమకానికి సహకరించిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిసి ప్రెసిడెంట్ శంకర్ నాయక్, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బోడ స్వామి జనరల్ సెక్రెటరీలు చిరుమర్తి ఉపేందర్,బోగారి రామకృష్ణ లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో ప్రతి నిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం అడుగులు వేస్తూ పార్టీని బలోపేతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కుడుతాల నాగరాజు, శ్రీనివాస,బాకీ శివ, మహేశ్ పాల్గొన్నారు.

## చాకిరాల సాగర్ కాలువ వద్ద మహిళా మృతదేహం



**నడిగూడెం, ఫిబ్రవరి 7, ప్రజా జ్యోతి:** నడిగూడెం మండలం చాకిరాల గ్రామం వద్ద గల నాగార్జునసాగర్ ఎడమ కాలువలో బ్రిడ్జి వద్ద మహిళా మృతదేహం లభ్యమైనది. లభ్యమైన మృతదేహం నడిగూడెం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు కీర్తిశేషులు ఎలక చక్రా రెడ్డి భార్య నారాయణమ్మగా స్థానికులు గుర్తించారు. ఆమె ప్రస్తుతం సూర్యాపేటలోని జమ్మిగడ్డ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. గత నాలుగు రోజుల క్రితం ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిన తెలుసుకొని వారి కుమారుడు పాపిరెడ్డి సూర్యాపేట పట్టణ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం చాకిరాల బ్రిడ్జి వద్ద లభ్యమైన మృతదేహాన్ని వారి కుమారుడికి స్వాధీనపరచి పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై జి అజయ్ కుమార్ తెలిపారు.

# ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే స్వాధీన పరచాలి

### మౌలిక సదుపాయాలు కల్పించాలి

### సయ్యద్ హాశం, ఎండి సలీం



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించి వెంటనే స్వాధీనపరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు యండి. సలిం లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దొడ్డి కోమరయ్య భవన్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017లో నిర్మాణం చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మౌలిక సదుపాయాలు కల్పించకుండా శిథిలావస్థకు చేరాయని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేదల ద్వారా దరఖాస్తులు స్వీకరించి పరిశీలించి అర్హుల జాబితా రూపొందించి అందులో నుండి వీడియో కెమెరాలలో లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. వారికి వెంటనే స్వాధీన పరచకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. కిరాయి ఇండ్లలో నివాసం ఉంటూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వీరికి ప్రభుత్వం వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఉన్న పేదవారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూనే గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల శిథిలావస్థకు చేరకుండా పేదలకు స్వాధీనపరిచి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని అన్నారు. మౌలిక సదుపాయాల కు కావలసిన నిధులను కేటాయించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే లబ్ధిదారులకు స్వాధీరపరిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు మేమే స్వాధీనం చేయిస్తామని హెచ్చరించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 13న జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చామని వారు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి మౌలిక సదుపాయాలు కల్పించి జనవరి 15 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారని గుర్తు చేశారు. కలెక్టర్ ఆదేశాలను కూడా బెకాతరు చేస్తూ అధికారులు అక్కడ ఎలాంటి మౌలిక సదుపాయాల ఏర్పాట్లు చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. డిసెంబర్ 23న తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశామని జనవరి 6 నుండి 10 వరకు పెద్ద గడియారం సెంటర్లో రిలే నిరాహార దీక్షలు చేసి 10న ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా చేసిన సందర్భంలో ఆర్డిఓ తొందరలో లబ్ధిదారులకు స్వాధీనం చేయిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. జనవరి 26 నాటికి స్వాధీన పరచాలని చేసిన ఏర్పాట్లు ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా పేదలకు ఇంటి పత్రాలు నేటికీ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి లాటరీలో ఎంపికైన లబ్ధిదారులకు ప్రోసిడింగ్ ఆర్డర్స్ ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇల్లు స్వాధీనపరచాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ కన్వీనర్, మాజీ కౌన్సిలర్ ఆవుట రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, దండంపల్లి సరోజ , ఊటుకూరు మధుసూదన్ రెడ్డి, పాక లింగయ్య, భూతం అరుణ, గంజి నాగరాజు లతీఫ్, శ్రీనివాస్ జహంగీర్, సుల్తాన్, గణేష్, బిక్షపతి, శ్రీను, వెంకటేశ్వర్లు, కొల్లోజు శిల్ప, సంపూర్ణ, ఫర్విన్ సుల్తానా, గౌసియా బేగం, జావిద్, అన్వర్ బేగం, తదితరులు పాల్గొన్నారు.



# “శమీమ్ అక్తర్ కమీషన్ నివేదికను అసెంబ్లీలో ఆమోదించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు”

### “వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయండి”

### రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి బర్రె జహంగీర్ విజ్ఞాపన.

### విషయంలో వెనక్కు తగ్గేదెలేదన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**భువనగిరి,ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి)** సుప్రీంకోర్టు సూచనల మేరకు ఎస్సీ వర్గీకరణ విషయంలో ముందుకు వెళ్లేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్,శమీమ్ అక్తర్ ఏక సభ్య కమీషన్ నివేదికను రాష్ట్ర మంత్రివర్గం మరియు శాసనసభ ఆమోదించిన నేపధ్యంలో వర్గీకరణ పై తదుపరి కార్యకాచరణ కోసం ప్రభుత్వ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో విజ్ఞాపన చేయడం జరిగింది. శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసి వీలైనంత త్వరగా వర్గీకరణ అమలుజరిగేల ముఖ్య మంత్రిని ఒప్పించాలని కోరారు. అంతకుముందు అసెంబ్లీలో కమీషన్ నివేదిక ను ఆమోదించిందుకు గాను ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. దళిత సంఘాల నాయకులతో కలిసి మంత్రి గారిని సన్మానించారు. అదేవిధంగా నిర్మాణంలో ఉన్న అంబేద్కర్ భవనంలో మౌళికసదుపాయాల కల్పనకు నిధులు మంజూరి చేసి పనులు పూర్తిచేయించి వచ్చే అంబేద్కర్ జయంతి నాటికి ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూవర్గీకరణ విషయంలో ప్రభుత్వం వెనకడుగు వేసే ప్రసక్తేలేదని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మిగిలిన ప్రక్రియ జరుగు తుందని,ఇందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తి చిత్తశుద్ధితో ఉన్నారని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న అంబేద్కర్ భవనానికి సంభందించి ఇంకా అవసరమైన పనుల కోసం నిధులు మంజూరి అయ్యే లాగా చూస్తామని ఏప్రిల్ నెలలో జరిగే అంబేద్కర్ జయంతినాటికి ప్రారంభిం చడానికి చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, సోమేశ్వర ఆలయ కమిషన్ చైర్మన్ కొల్లురి రాజు, మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, పడిగెల ప్రదీప్, దర్గాయి హరిప్రసాద్ బర్రె సుదర్శన్, బండారు రవివర్ధన్,సురుపంగ శివలింగం,ఇటుకల దేవేందర్ బానోతు భాస్కర్ నాయక్ దర్గాయి దేవేందర్,చిలివేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# “శమీమ్ అక్తర్ కమీషన్ నివేదికను అసెంబ్లీలో ఆమోదించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు”

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కి కలిసి ధన్యవాదములు తెలిపిన ఎం ఆర్ పి ఎస్ యాదాద్రి జిల్లా నాయకులు కాకునూరి మహేందర్

### వర్గీకరణ విషయంలో వెనక్కు తగ్గేదెలేదన్న మంత్రి దామోదర రాజ నర్సింహ

**భువనగిరి,షి బ్రవరి 7(ప్రజాజ్యోతి)** సుప్రీంకోర్టు సూచనల మేరకు ఎస్సీ వర్గీకరణ ,విషయంలో ము ందుకు వెళ్లేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్,శమీమ్ అక్తర్ ఏక సభ్య కమీషన్,నివేదికను రాష్ట్ర మంత్రివర్గం,మరియు శాసనసభ ఆమోదించిన నేపధ్యంలో వర్గీకరణపై తదుపరి కార్యకాచరణ కోసం ప్రభుత్వ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎం ఆర్ పి ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు కాకునూరి మ హేందర్. ఈ సందర్బంగా,మంత్రి మాట్లాడుతూ రిజర్వేషన్ అమలు పరచడం లో వెనక్కి తగ్గేది లేదని సూచించారు.



## ప్రశ్నించే గొంతుకను గెలిపించడంలో

# ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

**ఎమ్మెల్సీ నర్సిరెడ్డి నామినేషన్ దాఖలు చేసిన ఎమ్మెల్సీ**

**హాజరైన ఉపాధ్యాయ, ఆధ్యాపక సంఘాల నాయకులు**

**నల్లగొండ పట్టణంలో భారీ ర్యాలీ**

**నర్సిరెడ్డి ని గెలిపించాలని పిలుపు**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** ఈనెల 27న జరుగుతున్న ఎన్నికలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు చాలా కీలకమని తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పరిరక్షణ కోసం పేద ప్రజల పిల్లలకు సమానమైన నాణ్యమైన విద్య అందటానికి శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకను గెలిపించడానికి ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి వరంగల్, ఖమ్మం, నల్లగొండ శాసనం మండలి ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు చావారవి, అనిల్ కుమార్, శ్రీనివాస్, దుర్గ భవాని, ఏ. వెంకటట్, పాలకుర్తి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కు అందజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఎస్సార్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పది సంవత్సరాలలో ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమైందని, కార్పొరేట్ శక్తులు విజృంభించడం ప్రైవేట్ రంగంలో యూనివర్సిటీలు నెలకొల్పబడటం మూలాన సామాన్యునికి విద్య అందుబాటులో లేదని అందుకోసం శాసనమండలిలో విద్యారంగం పరిరక్షణ కోసం ప్రభుత్వంతో పోరాడే అభ్యర్థి ని గెలిపించుకోనే బాధ్యత ఉపాధ్యాయులదని పేర్కొన్నారు. గత 6 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో కానీ ప్రస్తుత ప్రభుత్వంలో అనేక సమస్యలపై ప్రభుత్వ విద్యారంగ పక్షాన సామాన్య ప్రజల పక్షాన



పోరాటం చేశానని, రాష్ట్రంలోని అన్ని గురుకులాల విద్యాసంస్థలను సందర్శించి వాటి సంక్షేమం కోసం వాటిల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో పోరాడి సాధించానని తెలిపారు. అపరిష్కృతం కాని సమస్యలను మళ్లీ గెలిస్తే సాధించి తీరుతానని స్పష్టం చేశారు. నేను ప్రభుత్వ పక్షం కానీ ప్రతిపక్షంగాని కాదని ఉపాధ్యాయుల పక్షమని అందరి కోసం విద్యారంగా అభివృద్ధి కోసం నిస్వార్ధంగా పనిచేస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ కు బడ్జెట్లో నిధులు పెంచడానికి కృషి చేస్తానని, ఉపాధ్యాయుల ప్రధాన సమస్య అయిన సిపిఎస్ విధానం రద్దుకు అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ల గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాడతానని అన్నారు. ఉపాధ్యాయులందరూ మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుపు కోసం కృషి చేయాలని అభ్యర్థించారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్సీ నర్సిరెడ్డి రోల్ మోడల్ గా ఉపాధ్యాయ ప్రతినిధిగా ప్రజల మనిషిగా పని చేశారని అందుకోసం మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. టిపిటిఎఫ్ సంఘం తరఫున కరీంనగర్ లో పోటీ చేస్తున్న ఉమ్మడి అభ్యర్థి అశోక్ కుమార్ కుమార్ ని గెలిపించాలని కోరారు. టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ రెండు నియోజకవర్గాలలో మన అభ్యర్థులను గెలిపించాలని ఈ ఎన్నికలలో డబ్బు రాజకీయాలు నడుస్తున్నాయని, విద్యారంగం బలోపేతానికి కృషి చేయటానికి మన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, నర్సిరెడ్డి తన ఎమ్మెల్సీ నిధులను 100శాతం పాఠశాలల అభివృద్ధికి కేటాయించారని, వ్యాపారవేత్తలను మద్యం వ్యాపారులను గెలిపిస్తే విద్యారంగం నాశనం అవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంట్రాక్టు లెక్చరర్ల రెగ్యులరైజేషన్



కోసం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పోరాడి సాధించారని లెక్చర్ల సమస్యల పరిష్కారం కోసం మేము చేసిన పాదయాత్రలో పాల్గొని సంఘీభావాన్ని ప్రకటించి మా వెంట ఉన్నారని లెక్చరర్ల బదిలీలు రెగ్యులరైజేషన్ల సమస్యల సాధనలో నర్సిరెడ్డి సార్ కృషి చాలా గొప్పదని అన్నారు. తెలంగాణ గురుకులాల ఉపాధ్యాయ ఘాల చైర్మన్ మామిడి నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగం కుంటుపడుతోందని దాని ప్రక్షాళన కోసం నైతిక విలువలు కలిగిన ఎమ్మెల్సీలు ఎన్నిక కావాల్సిన అవసరం ఉందని, ఉద్యమాల గడ్డ నల్లగొండ పోరాటాల గడ్డ వరంగల్ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి నర్సిరెడ్డి ని గెలిపించాలని కొందరు ప్రత్యర్థులు తమ గెలుపు కోసం కుల వైశమ్యాలను రెచ్చగొడుతున్నారని దానిని తిప్పి కొట్టాలని అన్నారు. ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్ల సంఘం అధ్యక్షులు శ్రీధర్ కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు ప్రభుత్వ రంగంలో ఉండాలని కాకతీయ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయాలలో అనేక సమస్యలపై ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పోరాటం చేశారని, కాకతీయ విశ్వవిద్యాలయానికి తన నిధుల నుండి 20 లక్షలు సెమినార్ హాల్ కు కేటాయించారని మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయం ఉద్యోగులకు రిటర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు మంజూరు చేయించారని యూనివర్సిటీలలో అధ్యాపకులు 22 శాతం మాత్రమే ఉన్నారని మిగతా వారందరూ కాంట్రాక్టు లెక్చరర్లే అని వాటి అభివృద్ధి కోసం కృషి చేసే అభ్యర్థిని గెలిపించాలని కోరారు. టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. తిరుపతి మాట్లాడుతూ సమ సమాజం కోసం నాణ్యమైన సమానమైన విద్య కోసం యుటిఎఫ్ టిపిటిఎఫ్ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకోవాలని చట్టసభలకు డెమొక్రటిక్ విలువలు కలిగిన వ్యక్తులను పంపాలని పౌర సమాజం ఆమోదించే వ్యక్తి ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అని నర్సిరెడ్డి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకటట్, తెలంగాణ మోడల్ స్కూల్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కొండయ్య మహేష్, కేజీబీవీ సంస్థల నాయకులు మంజుల, టిపిటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మనోహర రాజు, టిపిటిఎఫ్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ రవీందర్, నల్లగొండ జిల్లా యుటిఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి, ప్రభుత్వ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు సురేష్, పౌర స్పందన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధే శ్యామ్, సాంఘిక సంక్షేమ గురుకులాల అధ్యక్షులు ఎల్లయ్య, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ అధ్యక్షులు మహేష్, బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నితిన్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర కోశాధికారి రవికుమార్, బీసీ వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లివిన్ స్టాన్, గిరిజన సంక్షేమ పాఠశాలల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. జంగయ్య, సిహెచ్. దుర్గ భవాని, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక సంపాదకులు ఈ మాణిక్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కే. సోమశేఖర్, జి. నాగమణి, ఏ. సింహాచలం, టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణారెడ్డి నాగిరెడ్డి, గురుకుల సంస్థల రాష్ట్ర కార్యదర్శిలు మహేష్, రాంబాబు,నల్లగొండ జిల్లా టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాసాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# వీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న

**- విగ్రహాణం ఆవిష్కరించిన తీగల గిరిధర్ రెడ్డి**

**తుంగతుర్తి, ఫిబ్రవరి 7, (ప్రజా జ్యోతి)** తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నూతనకల్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన బహుజన రాజ్యాధికార పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని స్థానిక గౌడ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ముందుగా విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులు గౌడ సంఘం నాయకులు గిరిధర్ రెడ్డికి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గిరిదర్ రెడ్డి మాట్లాడుతూ... సబండ వర్గాలకు ఆత్మగౌరవ స్ఫూర్తిగా నిలిచి, ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా అన్ని వర్గాలను ఏకం చేసి పాపన్న పోరాడిన తీరు గొప్పదని అన్నారు. కొన్నెండ్ల క్రితమే వెనుకబడిన వర్గాల పక్షాన పోరాడిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. మొగల్ చక్రవర్తుల అరాచక పాలనను ఎదిరించి నిలిచిన ధీరుడు అని ప్రశంసించారు. ఆయన ఆశయ సాధన కోసం అందరం పనిచేస్తూ ఆయన పోరాట స్ఫూర్తిని మనమందరం అలవర్చుకొని, పాపన్న పోరాట చరిత్రను, వారసత్వాన్ని ముందు తరాలకు అందించే ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, అశోక్ యాదవ్,బండపల్లి శ్రీను,మొగుళ్ళ శ్రీరాములు,మారగాని వెంకటాచలం, బూడిద మల్లయ్య, మద్దెల సురేందర్, బుచ్చి రాములు, సాయిలు,లింగయ్య(పోస్ట్),కనుకటి యాదగిరి, మారగని వెంకన్న గౌడ్ యాదగిరి,సాగర్, మొగుళ్ల రవి , వెంకన్న, పూజల కోటయ్య,కొత్వాలా ఉప్పలయ్య,ముత్యం ప్రసాద్,బత్తిని లింగయ్య, నారాయణ, భూపతి వెంకన్న అండెం శ్రీరాములు, లక్ష్మయ్య, బూడిద శ్రీనివాస్, మహేష్,చంద్రు, సంపత్, శ్రీకాంత్, జలంధర్,రమేష్,బండి మహేష్, అనిల్,కళ్యాణ్,గౌడ సంఘం సభ్యులు, యూత్ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎబివిపి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు...




**దేవరకొండ, ఫిబ్రవరి 07(ప్రజా జ్యోతి )** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతుల సందర్భంగా క్రీడోత్సవాలు నిర్వహించారు. దాంట్లో భాగంగా ఈరోజు స్థానిక దేవరకొండ ఎం కె ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో డిగ్రీ మరియు ఇంటర్ విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ సుర్వి మణికంఠ పాల్గొని ఈ పోటీలను ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలని వారు అన్నారు, విద్యార్థులందరూ కూడా డ్రగ్స్ మరియు బెట్టింగ్ యాప్స్ కి దూరంగా ఉండాలని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎబివిపి ఉమ్మడి నల్గొండ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకూరి శ్రీకాంత్, లింగాల రాకేష్, దమోజు అమితేష్, సంతోష్, ఆసిఫ్, ఉమర్ ఫరూక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి స్కేటింగ్ లో సత్తా చాటిన వివేక్




**చింతలపాలెం ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి) :** జాతీయస్థాయి స్కేటింగ్ పోటీల్లో చింతలపాలెం మండలం దొండపాడు గ్రామానికి చెందిన గండెల వివేక్ సత్తా చాటాడు. గండెల వివేక్ బొమ్మలరామారం లోని ఒక ప్రైవేట్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల మదురై లో స్పీడ్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన 24వ జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో అండర్ – 11 విభాగం లో పోటీపడి వ్యక్తిగత విభాగాల్లో రజత, కాంస్య పతకాలు గెలుపొందాడు. ఈ పోటీల్లో ఓవరాల్ గా తెలంగాణ రాష్ట్రం నాలుగో స్థానంలో నిలిచింది. వివేక్ తండ్రి గండెల రాజా ప్రస్తుతం బొమ్మలరామారం స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. కుమారుడి ఆసక్తిని గమనించిన విద్యార్థి తల్లిదండ్రులు గండెల రాజా, రాజేశ్వరి ప్రత్యేక శిక్షణ ఇచ్చి వివేక్ ను ప్రోత్సహించారు. జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో తెలంగాణ తరఫున సత్తా చాటి పతకాలు సాధించడంతో కోచ్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పలువురు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడొద్దు, క్రీడల్లో నైపుణ్యం సాధించాలి..!


### -హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి





**దామరచర్ల,ఫిబ్రవరి 07,( ప్రజా జ్యోతి ):** విద్యార్థులు గంజాయి వంటి చెడు వ్యసనాలకు లోను కావద్దని, విద్యాబోధనను సక్రమంగా అలవర్చుకొని స్వశక్తిగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వాడపల్లి పోలీసుల ఆధ్వర్యంలో క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆడటం వలన యువకులు తమ లక్ష్యానికి చేరుకోవచ్చని పోలీసులకు, యువతకు మధ్య స్నేహభావం పెంపొందుతుంది అన్నారు. అందుకే క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్ల టి. భాస్కర్,ఖయూ్యం,కోటయ్య, సతీష్,కార్తీక్,సైదులు, గోపాలకృష్ణ, హోంగార్డులు చంద్రశేఖర్, రషీద్,శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు మందడి ఉపేందర్ రెడ్డి కూతురి వివాహానికి హాజరైన ఎంజేఎఫ్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్



**భువనగిరి,ఫిబ్రవరి 7 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు డి ఆర్డి ఓ యాదాద్రి భువనగిరి జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డి కూతురు వివాహానికి హాజరై నూతన దంపతులకు,శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుఎండీ ఇంతియాజ్ అహ్మద్,ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీనిధి రెడ్డి,వినీత్ రెడ్డి ల దాంపత్య జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పిల్ల పాపలతో సుఖం గా ఉండాలని మనసారా దీవించారు. ఈ పెళ్లి వేడుకలో సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ 28వ వార్డు కాంటె స్టేడ్ కౌన్సిలర్ సిరాజ్,జర్నలిస్ట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాటో అభ్యర్థి పూల రవీందర్ ను గెలిపించండి

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 7 ( ప్రజా జ్యోతి):** ఫిబ్రవరి 27న జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో జాటో అభ్యర్థి పూల రవీందర్ ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జాటో సెక్రటరీ జనరల్ కే కృష్ణుడు,ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు ఎం పర్వత రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ డివిజన్ లో ప్రచారం అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యలు, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు పరిష్కారం కావాలంటే పూల రవీందర్ ని గెలిపించాలన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులు, డిఏలు, పిఆర్సి, ప్రమోషన్లు, ట్రాన్స్ఫర్లు, మోడల్ స్కూల్ లో పనిచేసే టీచర్లకు జీతాల చెల్లింపు, కేజీబీవీ టీచర్లకు టైం స్కేలు, రెగ్యులరైజేషన్, ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ, పాఠశాలలు బలోపేతం కావాలంటే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు ఓరుగంటి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన



కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి పెద్ద నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### - గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ లో గల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాటలను బోధించారు. విద్యార్థులు కలెక్టర్ గా,జిల్లా విద్యాధికారిగా, ప్రధానోపాధ్యాయులుగా,ఉపాధ్యాయులుగా అలరించారు. ఈ సందర్భంగా వసతిగృహ సంక్షేమ అధికారి, ప్రధానోపాధ్యాయురాలు కే నాగజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలి అన్నారు. తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాలను నెరవేర్చాలన్నారు. వసతి గృహాల్లో ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉషారాణి, సుజాత, రేణుక, పద్మాబాయి, స్వరూప, రేణుక, ప్రియాంక, స్వాతి, నాగేశ్వరరావు, సరిత, లలిత విద్యార్థులు పాల్గొన్నారు.

## మాతా శిశు మరణాలను తగ్గించడాన్ని

# సవాల్ గా తీసుకోవాలి

### లక్ష్యం తో పనిచేస్తే మాత శిశు మరణాలు తగ్గిపోతాయి

### ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి అరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పించాలి

### అవసరమైతే వైద్యాధికారులు గర్భిణీ స్త్రీలకు కౌన్సిలింగ్ ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** మాతా శిశు మరణాలను తగ్గించడానికి సవాల్ గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఆశ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించి అన్ని రంగాలలో మనిషి ముందుకెళుతున్నప్పటికీ అవగాహన లోపం, మూఢనమ్మకాల కారణంగా ఇంకా అక్కడక్కడ గ్రామీణ ప్రాంతాలలో ప్రసవం సందర్భంగా, ప్రసవానంతరం మాతా, శిశు మరణాలు సంభవించడం బాధాకరమని అన్నారు. ఇకపై జిల్లాలో ఎలాంటి మాతా శిశు మరణాలు సంభవించకుండా చూడాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని ప్రభుత్వ వైద్యులు, ఆశా కార్యకర్తలు సవాలుగా తీసుకోవాలని చెప్పారు. ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామాల పరిధిలో ఒక్క మాతా శిశు మరణం సంభవించకూడదన్న లక్ష్యం తో పనిచేస్తే మాత శిశు మరణాలు తగ్గిపోతాయన్నారు. గత రెండు నెలలతో పోలిస్తే జిల్లాలో మాత, శిశు మరణాల సంఖ్య తగ్గిందని, ఇందుకు గాను ఆమె వైద్య అధికారులు, ఆశ కార్యకర్తలను అభినందిస్తూ ..మాత శిశు మరణాలు లేని జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చి దిద్దాలని ఆమె కోరారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా అన్ని ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. మాతా శిశు మరణాలు తగ్గించేందుకు గ్రామీణ ప్రాంత మహిళలు, ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం, సరైన సమయానికి వైద్య పరీక్షలు చేయించుకుని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుట్టే విధంగా చూడడంతో పాటు, గర్భిణి స్త్రీ సైతం ఆరోగ్యంగా ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు. గర్భం దాల్చిన తర్వాత గ్రామాలలోని ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వారికి అరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పించాలని, అవసరమైతే వైద్యాధికారులు గర్భిణీ స్త్రీలకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. ప్రసవం కష్టం అయ్యే కేసులు, కవల పిల్లలు, హై రిస్క్ కేసులను మాత్రమే జిజి హెచ్, ఏరియా ఆసుపత్రులకు పంపించాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల వారిగా సమీక్ష నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్, డాక్టర్లు స్వరూప రాణి, వందన, డిప్యూటీ డిఎంహెచ్వోలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, ఆశ కార్యకర్తలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# ఎస్సీ వర్గీకరణ ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకం

**- ఏపీ మాజీమంత్రి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వర ప్రసాద్**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 07, ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టడం ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకమని ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వర ప్రసాద్ అన్నారు. శుక్రవారం శుభకార్యానికి పట్టణానికి చేరుకున్న ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ 30 ఏళ్ల పాటు మందకృష్ణ మాదిగ చేసిన సుదీర్ఘ పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేశారని చెప్పారు. మందకృష్ణ మాదిగకు వచ్చే సంవత్సరం పద్మ విభూషణ్ అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లో బీసీ కులగణన చేపట్టడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసిందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ చేసే విషయంలో కొన్ని లోటుపాట్లు జరిగాయని వాటిని సవరించేందుకు ప్రభుత్వం ప్రయత్నించాలని కోరారు. అట్లడుగు ఉప కులాలు ఏ గ్రేడ్ లో ఉండాల్సింది పోయి సీ,డీ గ్రేడ్ లో వేశారని, సి,డి గ్రేడ్ లో ఉండాల్సిన ఉపకులాలు ఏ గ్రేడ్ లోకి వచ్చాయని వీటిని పునః పరిశీలించి సవరించాలని కోరారు. మాదిగలకు 11 శాతం, మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించారని భవిష్యత్తులో పెంచే రిజర్వేషన్ లను మాదిగలకు వర్తించే విధంగా చూడాలని కోరారు. రాజకీయ నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలన్నారు . తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మాదిరిగానే ఆంధ్రాలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఒప్పుకుంటే ఆంధ్ర రాజధాని అమరావతిలో రేవంత్ రెడ్డి తో పాటు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కు సన్మానం చేస్తామన్నారు . ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి రాపోలు నర్సయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దైద సత్యం, ఎడ్ల రమేష్,ఉబ్బపల్లి శంకర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పేదల పాలిట పెన్నిధి. తన సొంత డబ్బులతో మూడు సంవత్సరాలుగా నిరుపేద కుటుంబానికి ఆసరా పెన్షన్ కల్పిస్తున్న సామాజిక కార్యకర్త గార్లపాటి మహేష్ రెడ్డి



**నడిగూడెం , ఫిబ్రవరి 7, ప్రజా జ్యోతి:** నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల గ్రామానికి చెందిన గార్లపాటి మహేష్ రెడ్డి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన షేక్ సిద్దయ్య సతీమణి రంజాన్బీ, 65 సంవత్సరాలు. వృద్ధాప్య పెన్షన్ కు అర్హుడైనప్పటికీ ఆధార్ కార్డు లో వయస్సు తప్పిదం వల్ల పించను రాకపోవడంతో ఉండటానికి ఇల్లు లేక,ఆరోగ్యం సహకరించక అతని కుటుంబం కూలీకి వెళ్లే పరిస్థితి లో కూడా లేక, ఒక పూట తిని మరో పూట పస్తులు ఉంటూ, విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గార్లపాటి మహేష్ రెడ్డి, గత మూడు సంవత్సరాలుగా ప్రతి నెల 2000 రుపాయలు , ఇప్పటి వరకు 72000, ఇవ్వడం పట్ల మండల ప్రజలతో పాటు గ్రామ ప్రజల మన్నలు పొందారు. రంజాన్ బి భర్త సిద్దయ్య కన్ను కనపడకుండ బాధపడుతుంటే సూర్యాపేట లో కన్ను ఆపరేషన్ చేయించారు, వారికి పింఛన్ వచ్చే వరకు ప్రతి నెల 2000 రూ ఇస్తా అని వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా అందుకుంటా అని హామీ ఇచ్చారు, దీంతో గ్రామంలో పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కేశ గాని భద్రయ్య, మారుతి గోపి, సంతోష్, ఉపేందర్, శశిధర్ రెడ్డి, రహీం సాహెబ్ పాల్గొన్నారు....

## బేగంపేటలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించిన:ఆరుట్ల ఫౌండేషన్



**రాజాపేట, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)** రాజపేట మండలంలోని బేగంపేట గ్రామంలో మహిళ యువతకు టైలరింగ్ నేర్చుకోవడానికి కుట్టు శిక్షణ కేంద్రం శుక్రవారం ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బేగంపేట గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ప్రారంభించారు . ఈ ప్రారంభోత్సవానికి ఆరుట్ల కమలాదేవి కోడలు సుశీలమ్మ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా యువతులు ఈ కుట్టు శిక్షణ కేంద్రం నేర్చుకుని సక్రమమైన పద్ధతిలో ఉపయోగించుకుంటే స్వామి రామానంద ట్రస్టు ద్వారా శిక్షణ నేర్చుకున్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేస్తామని అన్నారు. గ్రామంలోని వృద్ధులకు ఆసరాగా చేతి కర్రలకు పంపిణీ చేసారు . ఈ కార్యక్రమంలో పాల్గొని కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య మండల కార్యదర్శి చిగుళ్ల లింగం మాట్లాడుతూ ఆరుట్ల రామచంద్రారెడ్డి తో పని చేసిన చరిత్ర బేగంపేట గ్రామానికి ఉన్నదని అన్నారు ఆనాడు భూ పంపకం చేయడంలో వ్యక్తీ తొలగించడంలో బద్దం నరసింహారెడ్డి మూల బాలయ్య బలిజ వీరయ్య జిట్ట రామచంద్రారెడ్డి చిగురుల మల్లయ్య వీరందరూ ఆరుట్ల రామచంద్రారెడ్డి స్థలంలో పనిచేసినటువంటి చరిత్ర ఈ గ్రామానికి ఉన్నదని అన్నారు ఇటువంటి సేవా దృక్పథం ఉన్నందుకు ఆరుట్ల ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ఈ గ్రామ కార్యదర్శి మూల హరినాథ్ బాబు పేట వెంకటయ్య మూల పోచయ్య వెంకటయ్య రైతు సంఘం మండల నాయకుడు ఉగ్గు కరుణాకరు పాల్గొని కార్యక్రమంలో గ్రామస్తుల తోటి ఈ కార్యక్రం నిర్వహించినందుకు అభినందనలు తెలియజేస్తూ సుశీలమ్మ ని సన్మానించారు. అనంతరం జంగం పగడాల శివప్రసాద్ వైద్య కార్యక్రమంలో పాల్గొని ఇంట్లో భోజన సదుపాయం కల్పించి భాగస్తులై గ్రామానికి సేవ చేసినందుకు సుశీలమ్మ కి సన్మానం చేసారు. జంగం శ్రీశైలం శివప్రసాద్ తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ,మంత్రులకు పోస్ట్ కార్డులు వేస్తున్న జేఏసీ రైతులు

**రాజపేట, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)** సాగునీటి కోసం రాజపేట మండలం రైతు జేఏసీ వినూత్న రీతిలో నిరసన ఉద్యమాలు కొనసాగిస్తూనే ఉన్నారు. శుక్రవారం అందులో భాగంగా ముఖ్యమంత్రి పలువురు మంత్రులకు పోస్ట్ కార్డుల ద్వారా తమ ఆవేదనను వ్యక్తం చేసి పోస్ట్ కార్డు ఉద్యమం కొనసాగించారు. జెఎసి ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టిన రాజపేట మండల రైతు జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ఐలయ్య కి, జిల్లా మంత్రి వెంకట రెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి కి, ఇరిగేషన్ మంత్రి కి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు పోస్ట్ కార్డులు పంపారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుసట్టు తిరుమలేష్, రాజపేట మండలం రైతు జేఏసీ గౌరవ అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకర్ల ఉపేందర్, చిగుళ్ల బీరయ్య, నాగపురి పుల్లయ్య, చింతల దాస్, గంధ మల్ల సురేష్, కోయ రాజనర్సు, నీలం రాజయ్య, వద్ది బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగునీరు జలాలు అందించాలంటూ, కాల్వల ద్వారా గొలుసు కట్టు చెరువులను నింపాలని నినాదాలు చేశారు. ప్రభుత్వం, ప్రభుత్వ విప్ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు సాగునీటి ఉద్యమం ఆగదని రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ లు స్పష్టం చేశారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం**

**స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ మొగుదాల రమేష్ గౌడ్**



**చౌటుప్పల్ ఫిబ్రవరి 7 ( ప్రజా జ్యోతి )** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని పీపల్ పహాడ్ స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ మొగుదాల రమేష్ గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పీపల్ పహాడ్ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా మొగుదాల రమేష్ గౌడ్, బండమీది మల్లేష్, ముప్పిడి కృష్ణ లు పాల్గొని మాట్లాడారు..ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే కార్యకర్తలు పనిచేశారో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం అదేవిధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## టి యు టి ఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా జెంగిటి కైలాసం



**నల్గొండ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి నల్గొండ జిల్లా ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా జెంగిటి కైలాసం శుక్రవారం నల్గొండ కలెక్టరు కార్యాలయంలోనామినేషన్ దాఖలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయులుగా పని చేసినటువంటి నేను ఉపాధ్యాయుల సాధక బాధలు అన్నీ నాకు తెలుసని వారి యొక్క సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తాన ని తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ప్రత్యేక పాత్ర పోషించనని ఈ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీచర్లకు విజ్ఞప్తి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో టి యు పి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి లక్ష్మల్ల వెంకన్న కార్యనిర్వాహక అధ్యక్షులు ధార గణేష్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి భోజన నాగేశ్వరరావు నల్గొండ జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ బోనగిరి జిల్లా అధ్యక్షులు కడం సోమయ్య ఉయ్యాల బిక్షమయ్య, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ధారా కిషన్ నాయక్ మిట్ట, కోళ్ల రవి, రాగుల వెంకటేశ్వర్లు, నిమ్మ భగవాన్ రెడ్డి, బంపర్ల రాజు, కేతవత్ బాబూలాల్ నాయక్, వనం దశరథ, పంతంగి ముత్తయ్య ,బొడ్డుపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి బోరును పరిశీలిస్తున్న:డిఈఈ.

**నడిగూడెం, ఫిబ్రవరి 7, ప్రజా జ్యోతి:** వేసవికాలంలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కోదాడ సబ్ డివిజన్ డిఈఈ దేవ బిక్షం,గ్రిడ్ డిఈ అభినయ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని వేణుగోపాలపురం, చెన్నకేశవపురం,కరివిరాల, వెంకట్రామపురం, కాగిత రామచంద్రపురం గ్రామాలలో మిషన్ భగీరథ ట్యాంక్ లను,మంచినీటి బోర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయలక్ష్మి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఇర్ఫాన్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు విజయలక్ష్మి,అన్వర్, అనిల్,మిషన్ భగీరథ సిబ్బంది వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## యువకుడి వేధింపులు... యువతి ఆత్మహత్య



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 07,( ప్రజాజ్యోతి ):** ప్రేమ పేరుతో వివాహితుడు వేధింపులకు గురి చేయడంతో... మనస్థాపంతో యువతి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ – 2 తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం గ్రామానికి చెందిన పల్ల సైదులు పెద్ద కుమార్తె పల్ల వాణి (19 ) చదువు మానేసి ఓ షాపులో పనిచేస్తుంది. అదే గ్రామానికి చెందిన వివాహితుడైన మద్దెల సతీష్ కొంత కాలంగా ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేయటంతో మనస్థాపానికి గురైన యువతి శుక్రవారం ఇంటిలోని బాత్రూంలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ సంఘటనపై తండ్రి సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అప్పుగా ఇచ్చిన డబ్బులు అడిగితే కులం పేరుతో దూసిస్తూ, వేధిస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 07,( ప్రజాజ్యోతి ):** అవసరానికి అప్పుగా డబ్బులు తీసుకుని తిరిగి అడిగితే డబ్బులు ఇవ్వకపోగా కులం పేరుతో దూషిస్తూ, వేధిస్తున్నారంటూ హైదరాబాద్ బోడుప్పల్ కు చెందిన కొమ్ము జాన్ వెస్లీ శుక్రవారం ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ పరిధిలోని నిధులు కూడా కు చెందిన జంపాల సాంబశివరావు, అంజమ్మ దంపతులు వ్యాపార అవసరాల నిమిత్తం తన వద్ద రూ, 7,83,000 లు తప్పుగా తీసుకున్నారని సంవత్సరాల గడిచిన వడ్డీ అసలు చెల్లించకపోవడం తో అవి 12 లక్షలు అయ్యాయన్నారు. డబ్బులు ఇవ్వాలంటూ అడిగిన తనపై సదరు సాంబశివరావు దంపతులు దళితుడిని నన్ను కులం పేరుతో దూషిస్తూ, చంపుతామంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారని ఈ విషయం పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించాలి.



**కోదాడ రూరల్ ఫిబ్రవరి 07 (ప్రజా జ్యోతి)** సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించాలి అని నియోజకవర్గ గిరిజన నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో సైదా నాయక్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన నియోజకవర్గ గిరిజన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. ఈనెల 15వ తేదిన సంత్ సేవలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పెద్ద ఎత్తున గిరిజనులు పాల్గొని ఆటపాటలు నృత్యాలతో సంత్ సేవలాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలని కోరారు. సమావేశంలో మండలాల వారీగా గిరిజన నాయకుల అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం 15 మంది కమిటీ సభ్యులను ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో హాజీ నాయక్, పద్మబాయి,రాము, బానోతు అంబేద్కర్, బానోతు నందలాల్, రాజు నాయక్, స్వామి నాయక్,శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

### ప్రమోద్ కుమార్ ఇంటికి విచ్చేసిన మంత్రి
### కుటుంబ సభ్యులకు పరామర్శ
### కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా మంత్రి కోమటిరెడ్డి



**భువనగిరి,ఫిబ్రవరి 7(ప్రజాజ్యోతి)** రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు, శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తో కలిసి భువనగిరి పర్యటనకు విచ్చేసి,ఇటీవల సతీ వియోగం పొందిన పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,ఇంటికి విచ్చేసి రోజా చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అనారోగ్యంతో ప్రమోద్ కుమార్, సతీమణి రోజా మృతి చెందడం కుటుంబానికి తీరని లోటు అని,వారి అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం వెలిబుస్తున్నామని కుటుం బానికి ధైర్యాన్ని ప్రసాదిం చాలని భగవంతుని ప్రార్థిస్తు న్నామని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ కుటుంబం,అండగా ఉంటుందని అన్నివేళలా కుటుంబానికి కష్టనష్టాలలో తోడుంటామని అన్నారు. అదే విధంగా కుటుంబ, సభ్యులను అడిగే వారి సాధక బాధకాలు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి మజర్,పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ అతహార్ సలవొద్దీన్ వివిధ, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు కుటుంబ సభ్యుల లాంటి వారు

### ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిది
### వారికి ఎల్లప్పుడూ సహకారం కలెక్టర్ ఇలా త్రిపాఠి
### ి జిఓ డైరీ ఆవిష్కరన







**నల్గొండ, ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఉద్యోగులు తన కుటుంబ సభ్యుల లాంటి వారని, ఎల్లప్పుడూ వారికి తన వంతు సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, నల్గొండ జిల్లా శాఖ రూపొందించిన టిజిఓ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదన్నారు. జిల్లాలో టీజీవో భవన నిర్మాణానికి స్థలాన్ని గుర్తిస్తే వెంటనే కేటాయిస్తామని ఆమె తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో గజిటెడ్ అధికారులు ఎప్పటికప్పుడు తమ వంతు కృషి చేస్తూ నల్గొండ జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళేందుకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, జనరల్ కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా ఆదనపు కలెక్టర్ శ్రీనివాస్, టీజీవో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, నోవా జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**చౌటుప్పల్ ఫిబ్రవరి 7 ( ప్రజా జ్యోతి ) :** మండలం లోని గుండ్లబావి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గుడ్ల బావి స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ బొబ్బిళ్ళ మురళి గౌడ్, దయాకర్ రెడ్డి లు పాల్గొని మాట్లాడారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు ను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గంగాపురం వెంకటేష్ గౌడ్, మల్లారెడ్డి,అంజి రెడ్డి, దామోదర్ రెడ్డి,అన్నపురెడ్డి యాదయ్య,సురేష్,వెంకటేశం శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భగభగ మండే నిప్పుల్లో - శివ శివ నామస్వరంతో భక్తులు

**నార్కట్ పల్లి ఫిబ్రవరి 7( ప్రజా జ్యోతి )** భగభగ మండే నిప్పు కనికల్లో ఓం నమశ్శివాయ నీవే రక్ష అంటూ శివ నామ స్మరణలతో చెరువుగట్టు క్షేత్రం మార్మోగింది. శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షికోత్సవాల భాగంగా శుక్రవారం తెల్లవారుజామున ఆలయ ప్రధాన అర్చకులు పోతుల పాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు, వేద పారాయణం చేస్తుండగా, అగ్నిగుండాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజలు, ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారమే జాతర నిర్వహించుకోవాలి

- చిలుకూరు మండలం జెరిపోతులగూడెంలో మాట్లాడుతున్న ఎస్సై రాంబాబు గౌడ్




**చిలుకూరు ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నిబంధన ప్రకారమే కనకదుర్గమ్మ జాతర నిర్వహించుకోవాలని ఎస్సై సురభి రాంబాబు గౌడ్ సూచించారు. శుక్రవారం చిలుకూరు మండల పరిధిలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో కనకదుర్గమ్మ జాతర సందర్భంగా నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడారు. జాతరలో ఎలాంటి డీజే గాని, డాన్సులు గాని, రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను పెట్టవద్దని అన్నారు. జాతరను శాంతియుతంగా నిర్వహించుకోవాలని అన్నారు. జాతరలో రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు ఎన్నికల నియమావళిని పాటించాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని




# ఘనంగా నిర్వహించాలి

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 7 ( ప్రజా జ్యోతి):** సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించాలి అని నియోజకవర్గ గిరిజన నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో సైదా నాయక్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన నియోజకవర్గ గిరిజన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. ఈనెల 15వ తేదిన సంత్ సేవలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పెద్ద ఎత్తున గిరిజనులు పాల్గొని ఆటపాటలు నృత్యాలతో సంత్ సేవలాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలని కోరారు. సమావేశంలో మండలాల వారీగా గిరిజన నాయకుల అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం 15 మంది కమిటీ సభ్యులను ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో హాజీ నాయక్, పద్మబాయి,రాము, బానోతు అంబేద్కర్, బానోతు నందలాల్, రాజు నాయక్, స్వామి నాయక్,శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గురిజాల మాల్సూర్ మృతి బాధాకరం

## పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి.....

మోతె



**ఫిబ్రవరి 7( ప్రజా జ్యోతి )** మోతె మండల కేంద్రనికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గురిజాల మాల్సూర్ కొద్ది రోజులుగా అనారోగ్యం తో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు మరణించడం తో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పుల్లారావు, ఉలిగొండ మాజీ సర్పంచ్ అనిత వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, అయితే పోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానలో నాణ్యమైన వైద్యం అందించాలి

- జిల్లా కలెక్టర్ హనుమంత రావు
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ
- ల్యాబ్ టెక్నిషన్స్ కు షోకాజ్ నోటీసులు జారీ
- వైద్య అధికారులు సమయపాలన పాటించాలి
- జిల్లా కలెక్టర్






**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 07 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ దవాఖానలకు వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది నాణ్యమైన వైద్యం అందించి ప్రజలకు అందుబాటులో ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం రోజున భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన హాజరు రిజిస్టర్ ను పరిశీలించి టి.ఎస్ విలియమ్స్ ల్యాబ్ టెక్నీషియన్స్ (గ్రేడ్-2) విధులకు హాజరు కాకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ల్యాబ్ టెక్నిషన్స్ కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అలాగే ఎంతమంది సిబ్బంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య అధికారులు సమయపాలన పాటించాలని, లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు. అత్యవసర విభాగం సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ఓ.పి రిజిస్టర్ ను తనిఖీ చేస్తూ జనవరి నెలలో 23 , ఈడీలు ఉండగా 07 డెలివరీలు మాత్రమే చేశారని ఫిబ్రవరిలో 32 ఈడిడి లు ఉండగా వాటిలో 01 డెలివరీ మాత్రమే చేశారని, వాటి సంఖ్య పెంచాలన్నారు. కలెక్టర్ స్వయంగా ఓ. పి రిజిస్టర్ లో గల నమోదు అయిన పేషంట్ కు ఫోన్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం మంచిగా అందిస్తున్నారు అని సేవలను ఉపయోగించుకోవాలన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఆమోదంతో చరిత్రలో సువర్ణ అవకాశం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు**
**వర్గీకరణలో భాగమైనందుకు నా జీవితం దాన్యమైంది:**
**తెలంగాణ రాష్ట్రం ఎస్సీ వర్గీకరణ కులగనన చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే:**
**బిఆర్ఎస్ మాదిగల వ్యతిరేక పార్టీ:**
**ఎమ్మెల్యే మందుల సామేలు**



**తిరుమలగిరి ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే మాదిగలకు సామాజిక న్యాయం జరుగుతుందని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం ఆయన తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో క్యాబినెట్ సమావేశం ఆమోదించడం హర్షించదగ్గ విషయమని అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో ఏనాడూ లేని విధంగా ఈనాడు గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమాలు చేస్తున్న ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వర్గీకరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు. చరిత్రలో ఇది సువర్ణ అవకాశమని చెప్పారు. ఆనాడు ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా ఎన్నో రకాల ఉద్యమాలు చేసి నా ఆనాటి పాలకులు స్పందించలేదని అని అన్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల డిమాండ్ న్యాయమైనదని అంగీకరించి వారికి రాజ్యాంగ ప్రకారం రావాల్సిన రిజర్వేషన్ ఫలాలు అందాలనే ఉద్దేశంతో ఆమోదం తెలిపారని అన్నారు . సమాజంలో అనగారినవర్గాలైన దళితులకు ఎన్నో సంవత్సరాలుగా రాజ్యాంగ ప్రకారం రావాల్సిన హక్కులు రాకుండా గత పాలకవర్గాలు అణిచివేశాయని అన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ హయంలోనే మాదిగలకు అన్ని రంగాలలో న్యాయం జరుగుతుంది అని చెప్పారు. గతంలో ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ హయాంలోనే ఈ దేశంలో ఎస్సీ ఎస్టీలకు తగు న్యాయం జరగడంతో పాటు రాజ్యాంగంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ప్రకారం సమాన హక్కులు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, కడియం పరమేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రెస్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య , లింగన్న, ఫతేపురం సుధాకర్, కుర్ర శ్రీనివాస్, వంశి, ఎర్ర నరేష్, కొమ్ము సోమన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందపురం విన్సెంట్ పల్లోటి స్కూల్ లో పదవ వార్షికోత్సవం

## చీఫ్ గెస్ట్ కరణం దామన్ కుమార్

**అడ్డగూడూర్ ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి )** అడ్డగూడూరు మండలంలో గల గోవిందాపురం నందుగల సెంట్ విన్సెంట్ పల్లోటి మిషనరీ స్కూల్లో శుక్రవారం నాడు పదవ వార్షికోత్సవ సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా రేవా కరణం దామన్ కుమార్ చీఫ్ గెస్ట్ గా పాల్గొనడం జరిగింది సాధారణ విద్యార్థులతో అసాధారణమైన ఫలితాలను సాధిస్తూ మండలంలో ఎన్నో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నటువంటి విన్సెంట్ పల్లోటి స్కూలు పేద విద్యార్థులకు అండగా ఉంటుందని ఆయన అన్నారు . అదేవిధంగా అడ్డగూడూరు మండలం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న మండలం గా ఉన్నది కావున చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజల విద్యావ్యవస్థలో మార్పును కోరుకునేవారు నూతన వరవడికి శ్రీకారం చుడుతున్నటు వంటి సెంటు పల్లోడి స్కూల్లో విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి తమ పిల్లలను విద్యార్థులుగా రాబోయే తరాల్లో ఉద్యోగులుగా చూడాలనుకుంటున్నారు అదేవిధంగా మేము కొనసాగిస్తున్నామని పేద విద్యార్థులకు సాధ్యమైనంత వరకు ఉచిత విద్యను కూడా అందిస్తున్నామని ఆయన తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల ఆటపాటలను వారు మాట్లాడుతున్న సరళమైన ఇంగ్లీష్ ని చూసినట్లయితే ప్రిన్సిపల్ వారితోపాటు ఉపాధ్యాయ బృందం దినదిన అభివృద్ధికి ఎంత కృషి చేస్తున్నారో చూస్తే అర్థమవుతుందని ఈ వార్షికోత్సవ సాంస్కృతి కార్యక్రమాలు చూస్తే తెలుస్తుందని అని అన్నారు తల్లిదండ్రులు తమ కష్టానికి తగ్గ ఫలితాలను మా విద్యార్థులలో వారి ప్రతిభాపాటలలో చూపిస్తున్నామని అన్నారు సాధారణమైన విద్యార్థులతో అసాధారణమైన ఫలితాల సాధిస్తున్న సెయింట్ విల్ సెంట్ పల్లటి పాఠశాల యందు చేర్పించి రాబోయే తరానికి ఆదర్శవంతులుగా చూడవచ్చని ఈ సభ ముఖంగా తెలియజేస్తున్నామని అన్నారు ప్రిన్సిపల్ అరుణ్ సాల్విన్ మాట్లాడుతూ నూతనంగా అభివృద్ధి చెందుతున్న మండలంలో ఎన్నో వరదలకు పాఠశాలను ఉన్నతమైన ఫలితాలతో ముందుకు తీసుకెళ్తున్నామని తల్లిదండ్రులకు ఈ సభ ముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు ఉపాధ్యాయుల చొరవ తల్లిదండ్రుల సహాయ సహకారాలు ఉన్నంతకాలం ఈ పాఠశాల ఎన్నో అద్భుతాలకు నిలయంగా అద్భుత ఫలితాలకు నిలయంగా ఉంటుందని చెప్పారు ఏ పాఠశాలలో లేనటువంటి విద్యా విధానాలు అత్యుత్తమైన విద్య ప్రాటవాలను చెబుతూ విద్యార్థులను ఎన్నో అత్యున్నతమైన స్థాయిలకు తీసుకుపోవడంలో మా ఉపాధ్యాయులు కృషి ఎంతో ఉందని తెలియజేశారు ఇట్టి కార్యక్రమానికి పల్లోటి సెక్రటరీ షిమీల అదేవిధంగా కానక మాత స్కూల్ ఫౌండర్ పసల లార్డ్, మండల విద్యాశాఖ అధికారి నర్ర సబిత మరియు పసల అలెగ్జాండర్ జూలియన్ పోలిశెట్టి తిప్పబాతిని బాలిశెట్టి అడ్డగూడూరు ఎస్సై డి నాగరాజు ఎక్స్ కోఆప్షన్ మెంబర్ మాదాని ఆంథోని మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

